

శ్రీనివాస్‌వర్మను కలిసిన వెంగళరావునగర్ సంక్షేమ సమితి ప్రతినిధులు

వెంగళరావునగర్ కాలనీలో పెట్రోలింగ్ పెంచాలి

వెంగళరావునగర్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి వెంగళరావునగర్‌కాలనీలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వరరావు అన్నారు. మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జి.శ్రీనివాస్ వర్మను బుధవారం సంక్షేమ సమితి ప్రతినిధులు కలిశారు. కాలనీలోని సమస్యలను ఆయనకు వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తాము కూడా సహకరిస్తామని సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి ముఖ్య సలహాదారు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, ఉపాధ్యక్షులు పీహెచ్‌ఎన్ ప్రసాద్, అర్జున్, కోశాధికారి జి.రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి ధనుంజయరెడ్డి, సభ్యులు సంజయ్‌రావు, తిరుమలేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అప్పు తీర్చమని అడిగిన వ్యక్తిపై దాడి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వమని అడిగిన వ్యక్తిపై దాడి జరిగింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్‌లో నివాసం ఉండే రాయపాటి హనుమంతరావు ఈనెల 10వ తేదీ రాత్రి మధురానగర్‌లోని మధులిక ఎంటర్‌ప్రైజెస్ కన్సల్టెంట్ నిర్వాహకుడు రవీందర్ వద్దకు వచ్చాడు. తన వద్ద గతంలో తీసుకున్న అప్పు రూ.2.5 లక్షలు తిరిగి ఇవ్వాలని కోరాడు. ఆ సమయంలో రవీందర్ మద్యం తాగుతున్నాడు. దీంతో అతడి స్నేహితుడు రేపు ఉదయం మాట్లాడవచ్చులే అని చెప్పి పంపించాడు. ఇద్దరు రోడ్డు మీదకు వచ్చిన తర్వాత రవీందర్ ఇనుప వస్తువుతో హనుమంతరావుపై దాడి చేశాడు. దీంతో అతడికి గాయాలయ్యాయి. అంతేగాకుండా హనుమంతరావు ఇంటికి వెళ్లి అతడి తల్లిని బెదిరించాడు. దీంతో బాధితుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. ఎస్‌ఐ సురేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పబ్లిక్‌గార్డెన్ వద్ద బుధవారం ఉదయం ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. వారు వెళ్లి చూడగా వ్యక్తి మృతిచెంది ఉన్నాడు. ఆచూకీ తెలియకపోవడంతో మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. వయస్సు 45 నుంచి 50 సంవత్సరాలు ఉంటుందని, యాష్ కలర్ టీ షర్ట్, నీలి రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

ముగ్గురు అదృశ్యం

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన ముగ్గురు అదృశ్యమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లో నివాసం ఉండే నసీర్ గతంలో పాన్‌షాపులో పనిచేసేవాడు. అనారోగ్య కారణాల వల్ల రెండు నెలలుగా పనికి వెళ్లడం లేదు. రెండు రోజుల క్రితం అతడి భార్య ఊరు వెళ్లి తిరిగి వచ్చేసరికి మద్యం తాగుతున్నాడు. ఆరోగ్యం బాగాలేనప్పుడు మద్యం తాగవద్దని భార్య చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నెల 9న రాత్రి బయటకు వెళ్లిన నసీర్ తిరిగి రాలేదు. అతడి భార్య, బావమరిది ఎంత వెతికినా ఫలితం లేక మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్తతో గొడవపడి..

కార్మికనగర్‌లో నివాసం ఉండే రహ్మతుల్లా బార్బర్‌గా పనిచేస్తుంటాడు. నాలుగు సంవత్సరాల క్రితం అతడికి వివాహం అయింది. ఇద్దరు కుమారులు. 2021లో భార్య మొదటి కాన్పు సమయంలో భర్తతో వచ్చిన చిన్న గొడవ కారణంగా ఆంధ్రాలోని పుట్టింటికి వెళ్లి రెండు సంవత్సరాల వరకు తిరిగి రాలేదు. పెద్దలు సర్దిచెప్పి ఇద్దరిని కలిపారు. ఈ నెల 9వ తేదీ కూడా గొడవపడ్డారు. 10వ తేదీ ఉదయం రహ్మతుల్లా పెద్ద కొడుకుని తీసుకుని బార్బర్ షాపునకు వెళ్లాడు. మధ్యాహ్నం కూడా భార్యతో ఫోన్‌లో మాట్లాడాడు. సాయంత్రం 4.30 గంటలకు ఇంటికి వచ్చిన రహ్మతుల్లాకు భార్య, చిన్న కుమారుడు కనిపించలేదు. బంధువులను విచారించినా ఆచూకీ తెలియలేదు. దీంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల గొంతుక కాళోజీ

- ఆచార్య పి.రాములు
- అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీలో కాళోజీ స్మారకోపన్యాసం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): పాలకులు చేసే తప్పులను, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎలాంటి మొహమాటం లేకుండా విమర్శనాస్త్రాలుగా ప్రయోగిస్తూ తెలంగాణ సమాజాన్ని చైతన్య పరుస్తూ ప్రజల గొంతుకగా కాళోజీ ఉండేవారని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పి.రాములు అన్నారు. తెలంగాణ వైతాళికులు కాళోజీ నారాయణరావు 110వ జయంతిని పురస్కరించుకొని అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో బుధవారం స్మారకోపన్యాసం నిర్వహించారు. 'కాళోజీ జీవితం, సాహిత్యం-నేటి సమాజానికి సందేశం' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. కాళోజీ తన జీవితం మొత్తం సమాజాభివృద్ధికే పాటుపడ్డారని, తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసమే చివరి వరకు పరితపించారన్నారు. పాలకుల చేత అణచివేయబడే సామాన్య ప్రజలను చైతన్యవంతులుగా చేయడం, ప్రజల భాషలోనే సాహిత్య రచనలు చేయడం ఒక్క కాళోజీకే చెల్లిందన్నారు. తెలంగాణలో వచ్చిన ఎన్నో సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న చరిత్ర ఒక్క కాళోజీకే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాళోజీ రచనలకు, భాషకు ప్రాముఖ్యత ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. విశ్వవిద్యాలయం అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.పుష్పా చక్రపాణి మాట్లాడుతూ తెలంగాణ వైతాళికుల్లో కాళోజీ ముందువరసలో నిలుస్తారని, తన జీవితకాలం తెలంగాణ భాష, యాస, ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం అనే ధ్యాసనే ఉండేదని గుర్తుచేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సామాజిక శాస్త్రాల డీన్, ఈఎంఆర్, ఆర్‌సీ డైరెక్టర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, డీన్స్, డైరెక్టర్లు, అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆచార్య పి.రాములు తదితరులు

మెట్రో పార్కింగ్ లక్ష్యంగా ద్విచక్రవాహనాల చోరీ

- మూడు కమిషనరేట్ల పరిధిలో 59 వాహనాలు
- స్వాధీనం చేసుకున్న పోలీసులు
- నిందితుడితో పాటు ఇద్దరు రిసీవర్లు అరెస్ట్

బేగంపేట, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్, బస్టాండ్, మెట్రో పార్కింగ్ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ద్విచక్రవాహనాల చోరీలకు పాల్పడుతున్న కరుడుగట్టిన దొంగ రాయుడు చైతన్యసాయి కుమార్(33)తో పాటు ఇద్దరు రిసీవర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన 59 ద్విచక్రవాహనాలను వారి నుంచి బేగంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను బుధవారం బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో నార్త్‌జోన్ డీసీపీ ఎస్.రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని పాల్వంచకు చెందిన రాయుడు చైతన్యసాయి కుమార్ పాలిటెక్నిక్ డిప్లొమా చదువుతూ మధ్యలోనే ఆపేశాడు. ఉపాధి కోసం నగరానికి వచ్చి పలు ప్రైవేట్ సంస్థల్లో పనిచేశాడు. విలాసాలకు అలవాటుపడిన సాయికుమార్ సక్రమంగా విధులకు రాకపోవడంతో తొలగించేవారు. దీంతో తేలిగ్గా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో వాహనాల చోరీలు ప్రారంభించాడు. మెట్రో, రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలోని పార్కింగ్ స్థలాల నుంచి ద్విచక్రవాహనాలను చోరీ చేయడం ప్రారంభించాడు. వాహనాల హ్యాండిల్ లాక్‌ను విరగ్గొట్టి మరో లాక్‌తో వాహనాలను కాజేసేవాడు. చోరీ చేసిన వాహనాన్ని వెంటనే విక్రయించకుండా మరొక పార్కింగ్ స్థలంలో పెట్టేవాడు. ఈ వాహనాల వివరాలను రిసీవర్లకు పంపేవాడు. వాహనం విక్రయించే సమయంలోనే దాచిన పార్కింగ్ స్థలం నుంచి వాహనాన్ని తీసుకెళ్లేవాడు. గతంలో నగరంలోని ఉప్పల్, మాదాపూర్, చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 27 వాహనాలను చోరీ చేసిన కేసులో ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. ఇటీవల జైలు నుంచి విడుదలైన సాయికుమార్ మళ్లీ చోరీల బాటపట్టాడు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 17, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 18, రాచకొండ పరిధిలో 19 ద్విచక్రవాహనాలను చోరీ చేశాడు. ఓ చోరీ కేసులో బేగంపేట పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలిస్తుండగా పార్కింగ్ ప్రాంతంలో వాహనాన్ని చోరీ చేస్తూ సాయికుమార్ కనిపించాడు. దీంతో సాయికుమార్‌పై నిఘా పెట్టి పట్టుకున్నారు. సాయికుమార్‌తో పాటు ఇతడి వద్ద వాహనాలను కొనుగోలు చేస్తున్న కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గుండుగులపల్లికి చెందిన ఎం.జగదీష్(28), ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కందుకూరు గ్రామానికి చెందిన కుంచాల హరికృష్ణ(25)ను అరెస్టు చేశారు. దొంగలను పట్టుకోవడంతో పాటు 59 ద్విచక్రవాహనాలను రికవరీ చేసిన బేగంపేట పోలీసులకు డీసీపీ రష్మీ పెరుమాళ్ నగదు పారితోషకాన్ని ఇవ్వడంతో పాటు అభినందించారు. సమావేశంలో అదనపు ఏసీపీ అశోక్, బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్లు సి.హెచ్. రామయ్య, మధుసూదన్‌రెడ్డి, ఎస్సైలు గంగాధర్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.



దొంగ నుంచి స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలిస్తున్న నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్, పోలీసులు

ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పంజాగుట్ట, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ చైర్మన్ పొల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి భీమా లక్ష్మణ్ ముదిరాజ్ మాట్లాడారు. సామాజికంగానూ, ఆర్థికంగానూ, రాజకీయంగానూ వెనకబడిన తమ సామాజిక వర్గాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గంలో స్థానం కల్పించడంతో పాటు రెండు ఎమ్మెల్సీలు ఇస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. నాలుగు కార్పొరేషన్ చైర్మన్లు ఇవ్వాలని, ఐదు వేల కోట్లతో ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చెరువులపై పూర్తి హక్కులు కల్పించాలన్నారు. ముదిరాజ్ ఆత్మగౌరవ భవనాన్ని వెంటనే నిర్మించి ఇవ్వాలన్నారు. కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం తమ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని అన్నారు. కులగణన చేసి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు నీరజ, పుష్పలత, ఉదయ్ కాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ ముదిరాజ్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11 కేవీ స్టేట్ హోమ్ ఫీడర్ పరిధి, మధ్యాహ్నం 2 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంట వరకు 11కేవీ శాలివాహననగర్ ఫీడర్ పరిధి, మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ ఊడ్స్ అపార్ట్‌మెంట్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.



తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు సురేందర్, బాలలక్ష్మితో మాట్లాడుతున్న సమ్మయ్య, తదితరులు

బీసీ ఉద్యోగులకు న్యాయం చేయాలి

పంజాగుట్ట, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సమగ్ర కులగణన జరిపించాలని, బీసీ ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ బీసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు దేవళ్ల సమ్మయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం ఖైరతాబాద్‌లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్‌గా నియమితులైన జి.నిరంజన్, సభ్యులు టి.సురేందర్, ఆర్.బాలలక్ష్మిలను ఫెడరేషన్ ప్రతినిధులు కలిశారు. బీసీ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను సమ్మయ్య కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చూస్తామని కమిషన్ చైర్మన్, సభ్యులు హామీ ఇచ్చారని సమ్మయ్య తెలిపారు. ఆయన వెంట ఫెడరేషన్ అధ్యక్షుడు సతీష్ కొట్టే, కార్యదర్శి వినోద్, దుర్గం రవీందర్, ఉపాధ్యక్షులు విజయ్, చీఫ్ ఇంజనీర్ చక్రపాణి, ఎస్‌ఈ శంకర్, భద్రయ్య, వేణుగోపాల్, విజయలక్ష్మి, రాజేశ్వరి, శ్రవణ్, ప్రభాకర్, శ్రీధర్, సునీత, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.



రాధాకృష్ణులకు అభిషేకం చేస్తున్న హరే కృష్ణ మూవ్‌మెంట్ నిర్వాహకులు

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో రాధాష్టమి వేడుకలు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నంబర్.12 స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి(స్వర్ణ) దేవాలయంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం రాధాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. రాదాకృష్ణుల విగ్రహాల ప్రత్యేక వస్త్రాలు, నగలు అలంకరించి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాధాష్టకం గానం చేసి చప్పన్ భోగ్(53) రకాల నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్యగౌరచంద్రదాస తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు ఇంటర్వ్యూలు నేడు

- హుసేనిఆలం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో..

మదీన, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): హుసేనిఆలం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ అపియ చిన్నమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె సూచించారు. ఎకానమిక్స్ (ఉర్దూ మీడియం)-1, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఇంగ్లిష్ మీడియం)-1, బయోటెక్నాలజీ (ఇంగ్లిష్ మీడియం)-1, కంప్యూటర్‌సైన్స్ అండ్ అప్లికేషన్స్ (ఇంగ్లిష్ మీడియం)-3, జువాలజీ(ఇంగ్లిష్ మీడియం)-2 పోస్టులు ఖాళీలున్నాయని తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు 50శాతం మార్కులు ఉండాలని తెలిపారు. నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగిన వారికి, బోధనానుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.



రుద్రహోమం చేస్తున్న భక్తులు

మహాగణపతి వద్ద 280 జంటలతో రుద్రహోమం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లోని సప్తముఖ మహాశక్తి గణపతి వద్ద బుధవారం రుద్రహోమం నిర్వహించారు. ఖైరతాబాద్ మహాగణపతి 70వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 280 జంటలతో 70 హోమ గుండాల మధ్య ఈ లక్ష్మీగణపతి రుద్రహోమం చేశారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఈ హోమం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ క్లబ్‌లో పూజలు చేసిన గవర్నర్ కార్యాలయం ఏడీసీ సంకీర్త్, కార్యదర్శి కిలారు రాజేష్ తదితరులు



ఖైరతాబాద్ గణపతి వద్ద ప్రసాదం పంపిణీ చేస్తున్న రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్



ఖైరతాబాద్ గణపతి వద్ద చినారులు భరతనాట్యం ప్రదర్శించారు. వీరికి ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్‌రాజ్, చంద్రశేఖర్ తదితరులు బహుమతులు అందజేశారు

ఓం గం గణపతయే నమః..!

వాడవాడలా భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వాడవాడలా ఘనంగా జరుగుతున్నాయి. ఆయా మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయకుడు నిత్య పూజలు అందుకుంటున్నాడు. ఉత్సవ సమితి నిర్వాహకు లు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం చేస్తున్నారు.

- బంజారాహిల్స్/బేగంపేట/పంజాగుట్ట/అమీర్‌పేట/బోరబండ/ఖైరతాబాద్/యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి



ఖైరతాబాద్ గణేశుడిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, పక్కన మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, తదితరులు




బోరబండలో గణేశ్ ఉత్సవ సమితి నిర్వాహకులతో మాట్లాడుతున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



పద్మావతినగర్‌కాలనీ భగత్‌సింగ్ విగ్రహం వద్ద పూజలు చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు



బేగంపేటలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి, బీజేపీ యువనేత మర్రి పురురవారెడ్డి



బోరబండలో కార్పొరేటర్ బాబాఫసీయుద్దీన్‌ను సన్మానిస్తున్న గణేశ్ ఉత్సవ సమితి నిర్వాహకులు



ఎస్‌ఆర్‌నగర్ ఎస్‌ఆర్టీలో హాస్టల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావ్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, బీఆర్‌ఎస్ కార్యకర్తలు



ఫిలింనగర్ దీన్‌దయాళ్‌నగర్‌లో అన్నదానం చేస్తున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్



వెంకటగిరిలోని అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద సాంస్కృతిక నృత్యం ప్రదర్శించిన చిన్నారులను అభినందించిన మాజీ కార్పొరేటర్ సంజయ్‌గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, రాజు, ప్రభాకర్, శ్రీనివాసులు

14న మెగా రక్తదాన శిబిరం



సమావేశంలో మాట్లాడుతున్న జయకర్ డేనియల్ తదితరులు

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): వైఎంసీఏ ఏర్పాటు చేసి 180 ఏళ్లు అవుతున్న సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ వైఎంసీఏ అధ్యక్షుడు జయకర్ డేనియల్ తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ వైఎంసీఏలో కోఆర్డినేటర్లు జవహర్ కెనెడీ, రెవరెండ్ డాక్టర్ నవీన్ చిట్టాయ్, రెవరెండ్ జాసన్ డేవిడ్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. .తలసేమియా, హెచ్ఐవీ, కేన్సర్ బాధితుల కోసం సెప్టెంబర్ 14న సికింద్రాబాద్ వైఎంసీఏలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిరోజ్‌ఖాన్ తదితరులు హాజరవుతారన్నారు. యువత హాజరై రక్తదానం చేయాలని కోరారు.



సీనియర్ సిటిజన్స్ ఓల్డ్ భవనాన్ని పరిశీలించిన జాయింట్ సీఈఓ పల్లవి

ఆధునిక హంగులతో సీనియర్ సిటిజన్స్ భవనం నిర్మిస్తాం

తిరుమలగిరి సెప్టెంబర్ 11(ఆంధ్రజ్యోతి): బొల్లారంలోని సీనియర్ సిటిజన్స్ పాత భవనం స్థానంలో ఆధునిక హంగులతో కొత్త భవనాన్ని త్వరలో నిర్మిస్తామని కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి పేర్కొన్నారు. బుధవారం బొల్లారంలోని పాత సీనియర్ సిటిజన్స్ భవనాన్ని పరిశీలించారు. సీనియర్ సిటిజన్స్ ప్రెసిడెంట్ ధనంజయ చారి విజ్ఞప్తి మేరకు ఆమె ఆ భవనాన్ని పరిశీలించారు. సీనియర్ సిటిజన్స్ ఆహ్లాదభరితంగా తమ కార్యకలాపాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొనేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. అదేవిధంగా అదే ప్రాంతంలో గతంలో మూతబడిన స్లాటర్ హౌస్‌ను కూడా అన్ని సౌకర్యాలను కల్పించి ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఆర్యకటిక సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు. కాగా, ఈ విషయం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టిలో కూడా ఉందని బీజేపీ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో ధనంజయ చారి, జ్ఞానేశ్వర్, అశోక్ కుమార్, జగన్‌మోహన్ చారి, ఆర్యకటిక సంఘం సభ్యులు శంకర్, బాలకృష్ణ, కంటోన్మెంట్ బోర్డు మాజీ సీఈఓ నాయర్ పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు వీల్ బారో ఫ్రేమ్‌లను పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్ రెడ్డి

చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దడానికి తోడ్పడండి

- డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్ రెడ్డి

తార్నాక, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ మహానగరాన్ని చెత్తరహితంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ తమ తోడ్పాటునందించాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి కోరారు. బుధవారం తార్నాకలోని తన క్యాంపు కార్యాలయ ఆవరణలో సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్‌తో కలిసి డిప్యూటీ మేయర్ పారిశుధ్య కార్మికులు చెత్తను సులభంగా తరలించేందుకు వీల్ బారో ఫ్రేమ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీలతాశోభన్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి నగర వాసులు పారిశుధ్య కార్మికులకు తమ సహకారాన్ని అందించాలని కోరా రు. జీహెచ్ఎంసీ కార్మికులు సులభంగా చెత్తను తరలించడానికి వీల్ బారోస్ ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. అదే విధంగా నగరవాసులు బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ముస్లిం పెద్దలు

ఖబరస్థాన్‌లో అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తా..

మారేడుపల్లి, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): ఓల్డ్ కస్టమ్ బస్తీలోని ఖబరస్థాన్‌లో మిగిలిన అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. ఖబరస్థాన్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు చేస్తున్న డిమాండ్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కృషితో నెరవేరింది. ఈనేపథ్యంలో పలువురు ముస్లిం పెద్దలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీహరి ఆధ్వర్యంలో బుధవారం వెస్ట్ మారేడుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఖబరస్థాన్‌లోని మిగిలిన పనుల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఓల్డ్ కస్టమ్‌కు చెందిన సాబేర్ అలీ, మక్బూల్, అబ్బాస్, వాహెద్, ఆరీఫ్ ఉన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



రెజిమెంటల్‌బజార్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలికాబజార్‌లో అపస్మారక స్థితిలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని అంబులెన్స్ సిబ్బంది ఆస్పత్రిలో చేర్పించారు. సదరు వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వయస్సు 35 సంవత్సరాలు ఉంటుంది. మృతుడిని సంబంధీకులు గుర్తిస్తే మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

అప్పు తీర్చమని అడిగిన వ్యక్తిపై దాడి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వమని అడిగిన వ్యక్తిపై దాడి జరిగింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్‌లో నివాసం ఉండే రాయపాటి హనుమంతరావు ఈనెల 10వ తేదీ రాత్రి మధురానగర్‌లోని మధులిక ఎంటర్‌ప్రైజెస్ కన్సల్టెంట్ నిర్వాహకుడు రవీందర్ వద్దకు వచ్చాడు. తన వద్ద గతంలో తీసుకున్న అప్పు రూ.2.5 లక్షలు తిరిగి ఇవ్వాలని కోరాడు. ఆ సమయంలో రవీందర్ మద్యం తాగుతున్నాడు. దీంతో అతడి స్నేహితుడు రేపు ఉదయం మాట్లాడవచ్చులే అని చెప్పి పంపించాడు. ఇద్దరు రోడ్డు మీదకు వచ్చిన తర్వాత రవీందర్ ఇనుప వస్తువుతో హనుమంతరావుపై దాడి చేశాడు. దీంతో అతడికి గాయాలయ్యాయి. అంతేగాకుండా హనుమంతరావు ఇంటికి వెళ్లి అతడి తల్లిని బెదిరించాడు. దీంతో బాధితుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్లపై కాపుకాసిన యమపాశాలు!

- వారాసిగూడ చౌరస్తాలో వేలాడుతున్న కేబుల్, ఇంటర్నెట్ కేబుళ్లు
- వాటిని బిగించి కట్టడంలో ఆపరేటర్ల నిర్లక్ష్యం
- కేబుళ్లు వాహనాలకు అడ్డు రావడంతో నిలిచిపోతున్న ట్రాఫిక్
- భయాందోళనకు గురవుతున్న ప్రయాణికులు, పాదచారులు



బస్సుకు అడ్డు వచ్చిన కేబుళ్లను చేతులతో పైకి ఎత్తుతున్న స్థానికులు

బౌద్ధనగర్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): కేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్ల నిర్లక్ష్యం వాహనదారులకు, స్థానికులకు ప్రాణ సంకటంగా మారుతోంది.. వారాసిగూడ చౌరస్తాలో ఉన్న కేబుల్, ఇంటర్నెట్ వైర్లు ప్రమాదకరంగా మారాయి. వైర్లు కిందికి వేలాడుతూ వాహనాలకు అడ్డు రావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వారాసిగూడ చౌరస్తాతో పాటు పలు ప్రాంతాల్లో ఆపరేటర్లు కేబుల్, ఇంటర్నెట్ వైర్లను విద్యుత్ స్తంభాలకు ఇష్టారాజ్యంగా కట్టారు. ఇటీవల కురిసిన వర్షాలు, ఈదురు గాలులకు వైర్లు కిందికి వేలాడుతున్నాయి. ఆపరేటర్లు వాటిని పైకి బిగించి కట్టకుండా నిర్లక్ష్యంగా అలాగే వదిలేయడంతో ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్నాయి. కొంతమంది వాహనాదారులు అవి కరెంట్ తీగలు అనుకుని భయాభ్రాంతులకు గురవుతున్నారు. మంగళవారం రాత్రి కేబుల్, ఇంటర్నెట్ వైర్లు రోడ్డు మధ్యలోకి ప్రమాదకరంగా వేలాడాయి. ఆ వైర్లు బస్సులకు అడ్డంగా ఉండటంతో బస్సులో ఉన్న ప్రయాణికులు భయాభ్రాంతులకు గురయ్యారు వారాసిగూడ పోలీసులు ఎంతో కష్టపడి స్థానిక వ్యాపారుల సాయంతో ఆ వైర్లను స్తంభాలకు బిగించి కట్టి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేబుల్, ఇంటర్నెట్ వైర్లను విద్యుత్ స్తంభాలకు కట్టడం, అవి రోడ్డుపైకి వేలాడుతుండటంతో వాహనాదారులు, పాదచారులు ఆందోళన చెందుతున్నారు. వారాసిగూడ చౌరస్తాలో ప్రమాదకరంగా ఉన్న కేబుల్, ఇంటర్నెట్ వైర్లను తొలగించాలని స్థానికులు, వాహనాదారులు కోరుతున్నారు.

మెట్రో పార్కింగ్ లక్ష్యంగా ద్విచక్రవాహనాల చోరీ

- మూడు కమిషనరేట్ల పరిధిలో 59 వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు
- నిందితుడితో పాటు ఇద్దరు రిసీవర్ల అరెస్ట్



స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలిస్తున్న నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్, పోలీసులు

బేగంపేట, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్, బస్టాండ్, మెట్రో పార్కింగ్ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ద్విచక్రవాహనాల చోరీలకు పాల్పడుతున్న కరుడుగట్టిన దొంగ రాయుడు చైతన్యసాయికుమార్(33)తో పాటు ఇద్దరు రిసీవర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన 59 ద్విచక్రవాహనాలను వారి నుంచి బేగంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను బుధవారం బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో నార్త్‌జోన్ డీసీపీ ఎస్.రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని పాల్వంచకు చెందిన రాయుడు చైతన్యసాయి కుమార్ పాలిటెక్నిక్ డిప్లొమా చదువుతూ మధ్యలోనే ఆపేశాడు. ఉపాధి కోసం నగరానికి వచ్చి పలు ప్రైవేట్ సంస్థల్లో పనిచేశాడు. విలాసాలకు అలవాటుపడిన సాయికుమార్ సక్రమంగా విధులకు రాకపోవడంతో తొలగించేవారు. దీంతో తేలిగ్గా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో వాహనాల చోరీలు ప్రారంభించాడు. మెట్రో, రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలోని పార్కింగ్ స్థలాల నుంచి ద్విచక్రవాహనాలను చోరీ చేయడం ప్రారంభించాడు. వాహనాల హ్యాండిల్ లాక్‌ను విరగ్గొట్టి మరో లాక్‌తో వాహనాలను కాజేసేవాడు. చోరీ చేసిన వాహనాన్ని వెంటనే విక్రయించకుండా మరొక పార్కింగ్ స్థలంలో పెట్టేవాడు. ఈ వాహనాల వివరాలను రిసీవర్లకు పంపేవాడు. వాహనం విక్రయించే సమయంలోనే దాచిన పార్కింగ్ స్థలం నుంచి వాహనాన్ని తీసుకెళ్లేవాడు. గతంలో నగరంలోని ఉప్పల్, మాదాపూర్, చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 27 వాహనాలను చోరీ చేసిన కేసులో ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. ఇటీవల జైలు నుంచి విడుదలైన సాయికుమార్ మళ్లీ చోరీల బాటపట్టాడు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 17, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 18, రాచకొండ పరిధిలో 19 ద్విచక్రవాహనాలను చోరీ చేశాడు. ఓ చోరీ కేసులో బేగంపేట పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలిస్తుండగా పార్కింగ్ ప్రాంతంలో వాహనాన్ని చోరీ చేస్తూ సాయికుమార్ కనిపించాడు. దీంతో సాయికుమార్‌పై నిఘా పెట్టి పట్టుకున్నారు. సాయికుమార్‌తో పాటు ఇతడి వద్ద వాహనాలను కొనుగోలు చేస్తున్న కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గుండుగులపల్లికి చెందిన ఎం.జగదీష్(28), ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కందుకూరు గ్రామానికి చెందిన కుంచాల హరికృష్ణ(25)ను అరెస్టు చేశారు. దొంగలను పట్టుకోవడంతో పాటు 59 ద్విచక్రవాహనాలను రికవరీ చేసిన బేగంపేట పోలీసులకు డీసీపీ రష్మీ పెరుమాళ్ నగదు పారితోషకాన్ని ఇవ్వడంతో పాటు అభినందించారు. సమావేశంలో అదనపు ఏసీపీ అశోక్, బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్లు సి.హెచ్. రామయ్య, మధుసూదన్‌రెడ్డి, ఎస్సైలు గంగాధర్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లతో అవస్థలు

- గుంతలు పడి ప్రమాదకరంగా మారిన జేబీఎస్ రోడ్లు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు



గుంతలమయంగా మారిన జేబీఎస్ ఇన్, అవుట్ గేట్‌లకు వెళ్లే రహదారి

మారేడుపల్లి సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): పికెట్ జూబ్లీ బస్‌స్టేషన్‌లోనికి వెళ్లే ప్రధాన రహదారితో పాటు బయటకు వచ్చే ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాలన్నా...తిరిగి రావాలన్న జూబ్లీ బస్‌స్టేషన్ ప్రధానమైంది. ప్రతి రోజూ ఇక్కడి నుంచి సుమారు 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి అతి ముఖ్యమైన బస్ స్టేషన్ ఆవరణలోను, పరిసర ప్రాంతాల్లోను రహదారులు అధ్వానంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే,జేబీఎస్ ముందు ఉన్న ఆర్టీసీ సిటీ బస్టాప్ ముందు కూడా ఇదే పరిస్థితి ఉంది. బస్ స్టేషన్ వద్ద ఉన్న రోడ్ల దుస్థితిని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. వెంటనే జూబ్లీ బస్‌స్టేషన్ వద్ద రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు



తిరుమలగిరి లాల్‌బజార్ పరిసరాల్లోని గణేశ్ మండపాలను బుధవారం ఎమ్మెల్యే శ్రీగణేశ్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తేలుకుంట సతీష్ గుప్తా, శ్రీనివాస్, సంకి రవీందర్, మధు, సంతోష్ తదితరులు వెంట ఉన్నారు. -(తిరుమలగిరి-ఆంధ్రజ్యోతి)



బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపంలో ప్రత్యేక పూజలు చేసిన బోయిన్‌పల్లి యాదవ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ (బోయిన్‌పల్లి - ఆంధ్రజ్యోతి)



బోయిన్‌పల్లి సాయిపద్మజ కాలనీ ఎవెన్యూ అసోసియేషన్ మండపంలోని గణనాథుడిని దర్శించుకున్న ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బీఆర్ఎస్ నాయకుడుకర్రె జంగయ్య, కాంగ్రెస్ నాయకుడు బద్దం బల్వంత్‌రెడ్డి తదితరులు. (బోయిన్‌పల్లి, ఆంధ్రజ్యోతి)



బొల్లారం సదర్ బజార్ మహంకాళి ఆలయంలోని గణనాథుని మండపం వద్ద అన్నదానంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.నరసింహన్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి అరవింద్, నాయకులు జీవీ బాల్‌రాజ్, బాబు సుందరం, డాక్టర్ నవీన్ రాజ్ తదితరులు. (తిరుమలగిరి -ఆంధ్రజ్యోతి)



లాలాపేట్‌లోని సీతారామాంజనేయ భజన సమాజం మండపంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకా రెడ్డి, చంద్రారెడ్డి దంపతులు పూజలు చేశారు. నాయకులు వీరన్న, భజన సమాజ్ సభ్యులు శ్రీనివాస్, రాందాస్, సాయినాథ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు. -(తార్నాక, ఆంధ్రజ్యోతి)



జామైఉస్మానియాలో సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువనేతలు సుంకు రామచందర్, బోల్ల సుమిత్ యాదవ్ తదితరులు. (బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి)

మండపాల నిర్వాకులు ట్రాఫిక్ సూచనలు పాటించాలి



చిలకలగూడలో మండపాలను పరిశీలిస్తున్న ఏసీపీ సంపత్‌కుమార్ తదితరులు

చిలకలగూడ, సెప్టెంబర్11 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ పరిధిలో ఏర్పాటు చేసిన వినయక మండపాలతో పాటు మునిసిపల్ మైదానంలో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కృత్రిమ నిమజ్జన కొలనును ఈస్ట్ జోన్ ఏసీపీ సంపత్ కుమార్, చిలకలగూడ ట్రాఫిక్ సీఐ సీహెచ్ శ్రీనివాసులుతో కలిసి బుధవారం సందర్శించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ, ఈస్ట్ జోన్ పరిధిలో దాదాపు 2058 విగ్రహాలను ప్రతిష్ఠించారన్నారు. వీటిలో అధిక భాగం 716 విగ్రహాలు చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నాయని, ఇందులో భారీ విగ్రహాలు 60 వరకు ఉన్నాయని తెలిపారు. విగ్రహ మండప నిర్వాహకులు నిమజ్జనం అప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని, విద్యుత్ తీగల పట్ల అప్రమత్తంగా ఉంటూ నిమజ్జన ఊరేగింపు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఏసీపీ వెంట ఎస్ఐలు, ఏఎస్ఐలు ఉన్నారు.

అతిథి అధ్యాపకులకు ఇంటర్వ్యూలు నేడు

- హుసేనిఆలం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

మదీన, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): హుసేనిఆలం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ అపియ చిన్నమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలన్నారు. ఎకానమిక్స్ (ఉర్దూ మీడియం)-1, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఇంగ్లిష్ మీడియం)-1, బయోటెక్నాలజీ (ఇంగ్లిష్ మీడియం)-1, కంప్యూటర్‌సైన్స్ అండ్ అప్లికేషన్స్ (ఇంగ్లిష్ మీడియం)-3, జువాలజీ (ఇంగ్లిష్ మీడియం)-2 పోస్టులు ఖాళీలున్నాయని తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీలకు 50శాతం మార్కులు ఉండాలని తెలిపారు. నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగినవారికి, బోధనానుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు.

ముగ్గురు అదృశ్యం

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన ముగ్గురు అదృశ్యమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లో నివాసం ఉండే నసీర్ గతంలో పాన్ షాపులో పనిచేసేవాడు. అనారోగ్య కారణాల వల్ల రెండు నెలలుగా పనికి వెళ్లడం లేదు. రెండు రోజుల క్రితం అతడి భార్య ఊరు వెళ్లి తిరిగి వచ్చే సరికి మద్యం తాగుతున్నాడు. ఆరోగ్యం బాగాలేనప్పుడు మద్యం తాగవద్దని భార్య చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నెల 9న రాత్రి బయటకు వెళ్లిన నసీర్ తిరిగి రాలేదు. అతడి భార్య, బావమరిది ఎంత వెతికినా ఫలితం లేక మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్తతో గొడవపడి..

కార్మికనగర్‌లో నివాసం ఉండే రహ్మతుల్లా బార్బర్‌గా పనిచేస్తుంటాడు. నాలుగు సంవత్సరాల క్రితం అతడికి వివాహం అయింది. ఇద్దరు కుమారులు. 2021లో భార్య మొదటి కాన్పు సమయంలో భర్తతో వచ్చిన చిన్న గొడవ కారణంగా ఆంధ్రాలోని పుట్టింటికి వెళ్లి రెండు సంవత్సరాల వరకు తిరిగి రాలేదు. పెద్దలు సర్దిచెప్పి ఇద్దరిని కలిపారు. ఈ నెల 9వ తేదీ కూడా గొడవపడ్డారు. 10వ తేదీ ఉదయం రహ్మతుల్లా పెద్ద కొడుకుని తీసుకుని బార్బర్ షాపునకు వెళ్లాడు. మధ్యాహ్నం కూడా భార్యతో ఫోన్‌లో మాట్లాడాడు. సాయంత్రం 4.30 గంటలకు ఇంటికి వచ్చిన రహ్మతుల్లాకు భార్య, చిన్న కుమారుడు కనిపించలేదు. బంధువులను విచారించినా ఆచూకీ తెలియలేదు. దీంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీసీ ఉద్యోగులకు న్యాయం చేయాలి

పంజాగుట్ట, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సమగ్ర కులగణన జరిపించాలని, బీసీ ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ బీసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు దేవళ్ల సమ్మయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం ఖైరతాబాద్‌లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్‌గా నియమితులైన జి.నిరంజన్, సభ్యులు టి.సురేందర్, ఆర్.బాలలక్ష్మిలను ఫెడరేషన్ ప్రతినిధులు కలిశారు. బీసీ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను సమ్మయ్య కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చూస్తామని కమిషన్ చైర్మన్, సభ్యులు హామీ ఇచ్చారని సమ్మయ్య తెలి

ప్రత్యేక ఆకర్షణలో వైఎంసీఏ గణనాథుడు



మారేడుపల్లి, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): వైఎంసీఏ ప్రాంతంలో గల ఆదర్శ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో 49వ వార్షికోత్సవ గణేష్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గణేష్ మండపంలో 21 ఫీట్ల ఎత్తు గల శ్రీ సిద్ధి గణేష్ విగ్రహం వద్ద 111 కిలోల లడ్డూను ఏర్పాటు చేశారు. వేలంపాట ద్వారా కాకుండా, లక్కీ డ్రా ద్వారా ఈ లడ్డూను భక్తులకు అందజేస్తామన్నారు. ఉత్సవ నిర్వహక కమిటీ అధ్యక్షుడు డి.ముత్యాలు, ప్రధాన కార్యదర్శి వెంటేష్, కోశాధికారి పి.సాయి కుమార్ గౌడ్, అడ్వైజర్ ఎం.నరసింహ గౌడ్, సభ్యులు మంగళవారం జరిగిన పూజలో పాల్గొన్నారు.

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో రాధాష్టమి వేడుకలు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నంబర్.12 స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి(స్వర్ణ) దేవాలయంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం రాధాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. రాదాకృష్ణుల విగ్రహాల ప్రత్యేక వస్త్రాలు, నగలు అలంకరించి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాధాష్టకం గానం చేసి చప్పన్ బోగ్(53) రకాల నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు సత్యగౌరచంద్రదాస తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పంజాగుట్ట, సెప్టెంబర్ 11 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ చైర్మన్ పొల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి భీమా లక్ష్మణ్ ముదిరాజ్ మాట్లాడారు. సామాజికంగానూ, ఆర్థికంగానూ, రాజకీయంగానూ వెనకబడిన తమ సామాజిక వర్గాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గంలో స్థానం కల్పించడంతో పాటు రెండు ఎమ్మెల్సీలు ఇస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. నాలుగు కార్పొరేషన్ చైర్మన్లు ఇవ్వాలని, ఐదు వేల కోట్లతో ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు నీరజ, పుష్పలత, ఉదయ్ కాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బద్వేల్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
O.S.No.339/2023
సింగసాని గురవయ్య తండ్రి గురయ్య, వయస్సు 52 సం., కోటవీధి, బద్వేల్‌టౌన్, Y.S.R. కడపజిల్లా ... వాది
Vs
రసపుత్ర హరిసింగ్ తండ్రి బాలాజిసింగ్, వయస్సు 70 సం., నివాసం ఫ్లాట్ నెం.388, ప్రగతి నగర్, సాయిబాబా గుడి దగ్గర, తిరుమలగిరి, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం ... ప్రతివాది నెం.1
దావా సమను
వాది, ప్రతివాది నెం.1 అయిన మీపైన దిగువ షెడ్యూలు దాఖలా పొలం రిజిస్ట్రేషన్‌కు దావా దాఖలు చేసియున్నారు. కావున సదరు ఏమైనా ఆక్షేపణలున్న యెడల రాజశ్రీ కోర్టు నందు 18-09-2024వ తేది ఉదయం 10.30లకు నేరుగా గాని, వకీలు ద్వారా గాని రావలెను. లేని యెడల రాజశ్రీ కోర్టు వారు పై నెంబరు దావాను మీకు పరోక్షముగా తీర్మానించెదరు.
షెడ్యూలు: కడపజిల్లా, బద్వేలు మండలం, గుంతపల్లె గ్రామ పొలం సర్వే నెం.886 నందు ఎకరములు 15.73 సెంట్లు పైకి 0.90 సెంట్లు హద్దులు: తూర్పు: సూర్య నారాయణరెడ్డి మరియు కోదండరామస్వామి మాన్యం, దక్షిణం: సూర్య నారాయణరెడ్డి భూమి, పడమర: మాదా విశ్వనాథ్‌భూమి, ఉత్తరం: పూల మస్తాన్ భూమి మరియు వంక బాలువ.
వాయిదా తేది : 18-09-2024
By order of this Court
ఆర్. అర్. వర్మ, యు. మురళికృష్ణ, పి. యోగేష్
వాది తరపున అడ్వకేట్స్, బద్వేలు, కడపజిల్లా